సమాచార విభాగం, కేంద్రీయ కార్యాలయము
ఎస్. బి. ఎస్ మార్గ్, ముంబాయి-400001
ఫోన్: 91 22 2266 0502/ ఫ్యాక్స్: 91 22 2266 0358

భారతీయ రిజర్వు బ్యాంకు
RESERVE BANK OF INDIA
www.rbi.org.in

# కరెన్సీ చెస్ట్ ల యొక్క ఫైర్ ఆడిట్ – స్పష్టీకరణ

ఆర్ బి ఐ/2018-19/66
డిసిఎం (సిసి) నెం.1083/03.39.01/2018-19

అక్టోబర్ 25, 2018

అధ్యక్షుడు మరియు నిర్వాహక సంచాలకుడు
ముఖ్య కార్యనిర్వహణ అధికారి/నిర్వాహక సంచాలకుడు
కరెన్సీ చెస్ట్ నిర్వహించే అన్ని బ్యాంకులు

మేడమ్/ప్రియమైన సర్,

**కరెన్సీ చెస్ట్ ల యొక్క ఫైర్ ఆడిట్ – స్పష్టీకరణ**

'భద్రత/తనిఖీ అవసరాలు మరియు నిధి కదలికల' పై ఏప్రిల్ 13, 2016 నాటి డిసిఎం (సిసి) నెం. జి-11/3445/03.39.01/2015-16 ద్వారా జారీ చేసిన సూచనలను చూడండి. కరెన్సీ చెస్ట్ ల యొక్క ఫైర్ ఆడిట్ రెండు సంవత్సరాలకు ఒకసారి జిల్లా అగ్నిమాపక శాఖ అధికారు ల ద్వారా జరిగేలా చూడాలని కరెన్సీ చెస్ట్ నిర్వహించే అన్ని బ్యాంకులకు మేము సూచించాము.

2. ఆయా కరెన్సీ చెస్ట్ లలో క్రమానుగతంగా ఫైర్ ఆడిట్ నిర్వహించడం కోసం రాష్ట్ర/జిల్లా అగ్నిమాపక విభాగాలలో సిబ్బంది అందుబాటులో లేకపోవడం గురించి వివిధ బ్యాంకుల నుండి మేము సూచనలు అందుకుంటున్నాము. విషయ పరిశీలన తర్వాత, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారులు అందుబాటులో లేని పరిస్థితులలో, సంబంధిత రాష్ట్ర/జిల్లా అగ్నిమాపక విభాగాలు ఆమోదించిన ఏజెన్సీలు కూడా ఫైర్ ఆడిట్ నిర్వహించవచ్చని నిర్ణయించమైనది. ఏప్రిల్ 13, 2016 నాటి మా సర్క్యులర్‌లో ఉన్న ఇతర సూచనలలో ఎట్టి మార్పు లేదు.

**మీ విధేయులు,**

**(మానస్ రంజన్ మొహంతి)**
**చీఫ్ జనరల్ మేనేజర్**